### పద్మారావు గెలుపు ఖాయం

బన్సీలాల్‌పేట్, మే 5 : సికింద్రాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ విజయం ఖాయమని, ఆయన గెలుపును ఎవరూ ఆపలేరని బన్సీలాల్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు బి.అరుణ్ గౌడ్ అన్నారు. మంచి నాయకుడిగా పేరు కలిగిన పద్మారావుకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇస్తున్నారన్నారు. ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతున్నదని, ప్రజలు బీఆర్ఎస్ కావాలని కోరుకుంటున్నారని, ఎంపీగా ఘన విజయం సాధించి ఈసారి పద్మారావు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు.

### నేడు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రీట్ కార్నర్ మీటింగ్

కంటోన్మెంట్: నేడు కంటోన్మెంట్‌లోని పికెట్ చౌరస్తాలో సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ పేర్కొన్నారు.

### పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

హిమాయత్‌నగర్,మే 5: పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని మాజీ కార్పొరేటర్ జె.హేమలతాయాదవ్, బీఆర్ఎస్ నేత జె.బాబు యాదవ్ అన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం హిమాయత్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.



ఏడో వార్డు పరిధిలోని హోలీ ఫ్యామి లీ చర్చిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని చర్చి పాస్టర్ మారెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరిత, రేమండ్, సామ్సన్, అరవింద్,భవానీ పాల్గొన్నారు.– బొల్లారం

# గెలిపించండి..అండగా ఉంటాం

- నియోజకవర్గ సమస్యలను పరిష్కరించుకుందాం
- పలు కాలనీ వాసుల భేటీలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి, మే 5: మల్కాజిగిరి పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితలు ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒకటో వార్డు పరిధిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో సంచార్ పురి కాలనీ ఫేజ్ 1, ఫేజ్ 2, ఉమా నగర్, పబ్లిక్ సెక్టార్, వాయునగర్ కాలనీల వాసులతో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితలు భేటీ అయ్యారు. పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను రాగిడి లక్ష్మారెడ్డి వివరించారు. బీఆర్ఎస్ పార్టీతోనే కంటోన్మెంట్ నియోజకవర్గ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కంటోన్మెంట్ అభివృద్ధిని గాలికొదిలేశాయని నివేదిత మండిపడ్డారు. తనకు ఒక్క అవకాశమిస్తే, సమస్యలు లేని నియోజకవర్గంగా కంటోన్మెంట్‌ను తీర్చిదిద్దుతానని వెల్లడించారు. అనంతరం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒకటో వార్డులో దాదాపు అన్ని అభివృద్ధి పనులు చేశామన్నారు. బీజేపీ మాత్రం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సాయన్న అంటే ప్రజా సేవకు ఒక బ్రాండ్ అని, ఆయన కుమార్తె అయిన నివేదితను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, పలు కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బద్రుద్దీన్, శేఖర్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

#### ఓల్డ్ వాసవీనగర్‌లో ఎన్నికల ప్రచారం

కంటోన్మెంట్ ఐదో వార్డులోని ఓల్డ్ వాసవీనగర్ ప్రాంతంలో ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మారేడ్‌పల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయ పాలక మండలి సభ్యుడు చొల్లేటి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీలో పలు అపార్టుమెంట్ వాసులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్, కాలనీ వాసులు ములుగు రామారావు, తేలుకుంట కృష్ణ మూర్తి, ఓల్డ్ వాసవీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, తేలుకుంట శ్రీనాథ్, బచ్చు శ్రీనివాస్, కందుకూరి ప్రదీప్, డీకే శ్రీనివాస్, శశి తదితరులు పాల్గొన్నారు.



పబ్లిక్ సెక్టార్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తదితరులు



పలు కాలనీ వాసులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

#### మీ కష్ట సుఖాల్లో తోడుంటా

**ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

కాలనీ వాసులకు తాను అండగా ఉంటా..మీ కష్ట సుఖాల్లో తోడుంటానని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఆరోవార్డు పరిధిలో బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్ నేతృత్వంలో కౌసల్య ఎస్టేట్ కాలనీ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులతో రాగిడి లక్ష్మారెడ్డి, నివేదిత సమావేశమయ్యారు. అనంతరం ఐదో వార్డు పరిధిలోని న్యూవాసవీ కాలనీలో ఉన్న తేలకుంట్ల కృష్ణ నివాసంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికుడితో పాటు అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిని తాను అని స్పష్టం చేశారు. అనంతరం నివేదిత మాట్లాడుతూ సాయన్నకు అత్యంత సన్నిహితులుగా ఉండే పలు కాలనీలు, తనకు స్వచ్ఛందంగా మద్దతు తెలపడం గొప్ప విషయమన్నారు. తనను గెలిపిస్తే అనునిత్యం ప్రజాసేవలో ఉంటానన్నారు. సాయన్న కుమార్తెగా పేరు నిలబెడుతానని నివేదిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌసల్య ఎస్టేట్, న్యూ వాసవీ కాలనీల ప్రెసిడెంట్స్, కాలనీ కమిటీ కార్యవర్గ సభ్యులు వేణు గోపాల్, విజయ్ కుమార్, అమరనాథ్ రెడ్డి, శ్రీనాథ్, సంపత్, గౌరీ శంకర్, రమేష్ , రామారావు, పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఐదో వార్డులోని ఓల్డ్ వాసవీనగర్‌లో కాలనీ వాసుల మద్దతు కోరుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి జి, నివేదిత, బీఆర్ఎస్ నాయకులు



లాలామియా బస్తీలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నివేదిత



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

### బస్తీ,కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం



కాలనీ వాసులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత,ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు

బొల్లారం,మే 5:కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని లాలామియా బస్తీ, బోరా ముస్లిం కమ్యూనిటీ వాసులతో ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ సభ్యులు శ్యామ్ కుమార్,సీనియర్ నాయకులు యశ్వంత్ కుమార్,రాజి రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మానసిక సమస్యల నివారణలో సైకాలజిస్ట్‌ల పాత్ర కీలకం



తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సైకాలజిస్ట్‌లు

బేగంపేట్, మే 5: మానసిక సమస్యల నివారణలో సైకాలజిస్ట్‌ల పాత్ర ఎంతో కీలకమని, మానసిక ఆరోగ్యంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించడం అవసరమని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రాంచందర్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ సూర్య టవర్స్‌లోని ఇనిస్టిట్యూట్‌లో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంచందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంపటి రాజు, సభ్యులు శ్రీపూజ, కృష్ణ, సుధాకర్, అర్చన తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఎస్ఆర్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు మూడు రోజుల పాటు కొనసాగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఎస్ఆర్‌నగర్‌లోని రాజ యోగ మెడిటేషన్ సెంటర్‌లో జరిగిన ఈ శిబిరంలో యోగాసనాల ప్రాముఖ్యత, మానసిక ప్రశాంతత, ధ్యానం, నీతి కథలు, మంచి ఆహారపు అల వాట్లు వంటి అంశాల్లో చిన్నారులకు అవగాహన కల్పించారు. –అమీర్‌పేట్

### పద్మారావుగౌడ్‌ను మెజార్టీతో గెలిపించుకుందాం



బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బన్సీలాల్‌పేట్‌లో ఇంటింటికెళ్ళి ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, అరుణ్ గౌడ్ తదితరులు – బన్సీలాల్‌పేట్



బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా పద్మారావునగర్‌లో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, వెంకటరమణ, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు – బన్సీలాల్‌పేట్



పద్మారావునగర్‌లో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తలసాని, పద్మారావు



పద్మారావునగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని



బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి


### కాంగ్రెస్ పాలనంతా స్కాములే

**ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి**

ఖైరతాబాద్, మే 5 : భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 40 ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ హయాం అంతా స్కాములతో నిండిపోయిందని ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం. భాగ్యలక్ష్మి అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులు, బీసీలను బానిసలుగానే చూసిందని, వారి సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. అందుకు నిదర్శనమే ఆయా వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ, బీసీలకు ఏదో చేస్తామని చెబుతున్న కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదని, దేశాన్ని అత్యధిక శాతం పాలించినప్పుడు ఆ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఓబీసీ సెంట్రల్ కమిటీ సలహాదారులు ఉప్పరి చన్నయ్య, దళిత కమిటీ కన్వీనర్ సైదులు, డాక్టర్ ప్రమీల, కె. అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, సువర్ణ, ఉత్తమ్ కుమార్, యమున పాల్గొన్నారు.

### కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్

జూబ్లీహిల్స్,మే 5: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు భారత ఎన్నికల సంఘం గుర్తించిన అత్యవసర సర్వీసు విభాగాలకు ఈనెల 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఫారం 12, ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఫెసిలిటేషన్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 975 మంది ఓటర్లు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 848 మంది ఓటర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 91 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తున్న ఏఆర్ఓ నయీమోద్దీన్

# ప్రజల గొంతుక 'బీఆర్ఎస్'

**ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి పద్మారావు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**

బేగంపేట్/బన్సీలాల్‌పేట్/అమీర్‌పేట్, మే 5: కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు అన్నారు. ఆదివారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మినిస్టర్ రోడ్డులోని సాయిబాబా ఆలయం నుంచి ప్రచారాన్ని ప్రారంభించి కాచ్‌బౌలి, వెంగళ్‌రావునగర్, నల్లగుట్ట సీ లైన్, ఎఫ్ లైన్, గైదిన్‌బాగ్, నల్లగుట్ట మసీదు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా స్థానికులు నాయకులకు కల్లు గీసేందుకు ఉపయోగించే కల్లులొట్టి, మోకు, ముస్తాక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రచారంలో తమకు ఎంతో స్వాగతం పలుకుతూ... తమ అభిమానాన్ని చాటుతూ మద్దతు తెలుపుతున్నారని, భారీ మెజార్టీతో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కైవసం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. మాయమాటలు, దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కిషన్‌రెడ్డి ఎంపీగా గెలిచి మంత్రి పదవి తెచ్చుకున్నాడు తప్పా ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి హామీల అమలు మరచి ప్రజలను మోసగించారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు ముస్తాద్, కుండను బహూకరించిన గౌడన్నలు



ప్రచారంలో ..ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న పద్మారావుగౌడ్


రాంగోపాల్‌పేటలో పద్మారావుకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు



ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, చిత్రంలో తలసాని

#### ప్రజాగొంతుక బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

కాంగ్రెస్, బీజేపీల ప్రజావ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతున్న బీఆర్ఎస్ ప్రజాగొంతుకగా మారిందని సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. తన రాజకీయ జీవితం మొత్తం ప్రజల మధ్యే గడిపిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలను నిర్వహించాలని ఆదివారం నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, అశోక్‌యాదవ్, దాడి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అవ్వా..నీ ఓటు బీఆర్ఎస్‌కే..

#### పద్మారావుకు అన్ని వర్గాల మద్దతు

**ఎమ్మెల్యే తలసాని**

సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గం పరిధిలోని ఎక్కడ ప్రచారం జరిగినా అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు సంపూర్ణ మద్దతు పలికి, బ్రహ్మరథం పడుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం పద్మారావునగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా అక్కడే ఉన్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఏమి చేయలేదని, అందుకే కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్‌కు స్వచ్ఛంద మద్దతు ఇస్తామని ప్రజలు చెబుతున్నారని అన్నారు. తన గెలుపుకోసం ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ నాయకులు జీ.పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, వెంకటరమణ, శ్రీకాంత్‌రెడ్డి, పుశ్వంత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





సాయన్న గెలుపు కోసం మేము సైతం